
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 338 | సోమవారం 27 అక్టోబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# మొంథా తుఫాన్.. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

- ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు
- మానవ ప్రయత్నంలో ఎలాంటి అలసత్వం కనిపించకూడదు
- కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం
- పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ. 3 వేలు నగదు
- 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ
- జిల్లా కలెక్టర్లు, ఎస్పీల టెలీకాన్ఫరెన్స్ సీఎం చంద్రబాబు ఆదేశం






**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 27):**

మొంథా తుఫాన్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తోంది. కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, కోనసీమ డా. బీఆర్ అంబేద్కర్, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు, మిగిలిన జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు వెల్లడించిన విషయం తెలిసిందే. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి. పునరావాస కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. పునరావాస కేంద్రాలకు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్‌లను నియమించాలి. పునరావాస కేంద్రాల్లో ఒక్కో కుటుంబానికి రూ.3,000 చొప్పున నగదు, అలాగే 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాల పంపిణీ. తాగునీటి సమస్య తలెత్తకుండా, ఎక్కడా కలుషితం కాకుండా చూసుకోవాలి. తుఫాను ప్రభావిత జిల్లాల్లో విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలి. ఎక్కడా ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలి. జిల్లాల్లో తుఫాను రక్షణ చర్యలను పర్యవేక్షించాల్సిన బాధ్యత కలెక్టర్లదే. వాలంటరీగా వచ్చేవారిని తుఫాన్ సహాయక కార్యక్రమాలకు వినియోగించుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగమంతా నిబద్ధతతో పనిచేసి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. మానవ ప్రయత్నంలో - మిగతా2లో

# ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా మానవేంద్రనాథ్ రాయ్ బాధ్యతలు స్వీకరణ

## ప్రమాణం చేయించిన జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్




**(అంకుశం ప్రతినిధి, అమరావతి, అక్టోబర్ 27):**

జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆయనతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు.జస్టిస్ మానవేంద్ర రాయ్ స్వస్థలం ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం.న్యాయవిద్య అభ్యసించిన తదుపరి 2002 లో జిల్లా జడ్జి క్యాడర్లో నియమితులై వీరు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందజేశారు.2015 జూలై నుండి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా మరియు 2019 జూన్ నుండి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందజేయగా 2023 నవంబర్ లో గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు.గుజరాత్ హైకోర్టు నుంచి బదిలీపై సొంత రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్ధసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తుఫాన్‌పై సీఎం చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడిన ప్రధాని మోదీ

- రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా
- పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం



**అమరావతి**

మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను - మిగతా2లో

# తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది

- కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల కాళ్లు పట్టుకునే దుస్థితికి తీసుకొచ్చింది
- రైతులు పండించిన పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలి
- జూబ్లీహిల్స్‌లో పోటీ మజ్లిస్- భాజపా మధ్యే
- "జూబ్లీహిల్స్‌లో మజ్లిస్-భాజపా మధ్యే పోటీ ఉంటుంది
- ప్రజలు భాజపాకు ఓటేయకుంటే మజ్లిస్ సీట్లు 8 అవుతాయి



# కొత్త సీజేఐగా సూర్యకాంత్



- తదుపరి సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ పేరును ప్రతిపాదించిన సీజేఐ బీఆర్ గవాయ్
- సుప్రీంకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సూర్యకాంత్..
- 2001 మార్చిలో ఆయన సీనియర్ న్యాయవాదిగా నియమితులయ్యారు

# తుఫాన్‌పై సీఎం చంద్రబాబుతో ఫోన్లో మాట్లాడిన ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

పవర్ బ్యాకప్ కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎక్కడా కమ్యూనికేషన్ వ్యవస్థకు అవాంతరాలు తలెత్తకూడదన్నారు. తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వారికి 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాలు అందించాలన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామో, తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు. ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ. దూరంలో ఉన్న మొంథా తుఫాన్...16 కి.మీ వేగంతో తీరానికి చేరువ అవుతోందని... దీని ప్రభావంతో ఇప్పటికే ఉత్తర, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తున్నాయని... మంగళవారం కష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యాసంస్థలకు ఇప్పటికే సెలవులు ప్రకటించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించినట్టు వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరానికి చేరే అవకాశం ఉందన్నారు. ఎక్కవ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్, ఎస్డీఆర్ దళాలు అందుబాటులో ఉండాలని, ఫైర్ సర్వీసెస్ కూడా అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ టీమ్, రహదారులు%-%భవనాల శాఖ, విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తతో వ్యహరించాలన్నారు. రహదారులు కోతకు గురైనా, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడినా వెంటనే పునరుద్ధరించేలా మెటీరియల్, మిషనరీ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తుఫాను అనంతరం అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్యంపై ప్రత్యేకంగా దష్టి పెట్టాలన్నారు. తుఫాను సమయంలో గర్భిణిలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు కొనసాగేలా చూడాలన్నారు. యాంటీ స్నేక్ వెనోమ్, యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు పంటనష్టం సంభవించకుండా టార్పాలిన్లు విరివిగా ఉంచాలని, పశు సంపద నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 851 జేసీబీలు, 757 పవర్ సాలు సిద్ధం చేశామని అధికారులు చెప్పారు.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం..

# ఆసుపత్రుల్లో పెరిగిన రోగుల సంఖ్య

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకరస్థాయిలో నమోదవుతోంది. సోమవారం ఉదయం ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో వాయు నాణ్యత సూచిక 315గా నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. అశోక్ విహార్‌లో అత్యధికంగా ఏక్యూఐ 416గా నమోదైంది. ఆ తర్వాత గౌతమ్ పురి వద్ద 415, ఆనంద్ విహార్ వద్ద 366గా గాలి నాణ్యత సూచీ ఉంది. గణేశ్‌పూర్ వద్ద 318, జీటీబీ నగర్‌లో 302, కశ్మీర్ గేట్ ఐఎస్‌బీటీ ప్రాంతంలో 298, యమూర్ విహార్‌లో 287గా ఏక్యూఐ నమోదైంది. ఇవాళ ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 29ీ%జ-31ీజ%గా, కనిష్ట ఉష్ణోగ్రతలు 17ీ%జ-19ీజ%గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా. రాత్రికి ఒకటి లేదా రెండు చోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని ఢిల్లీ ఆర్‌ఎమ్‌సీ అంచనా వేసింది. తీవ్రమైన వాయుకాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్‌లోని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో స్థానికులు ఆసుపత్రులకు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, %ూాు×% 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక %ూాు×% 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత



అధ్వాన్నంగా ఉందని, %ూాు×% 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, %ూాు×% 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

ఈ నెల 29న కృత్రిమ వర్షం

ఈ నెల 29న ఢిల్లీలో మొదటిసారిగా కృత్రిమ వర్షాన్ని కురిపించేందుకు ఏర్పాట్లు చేశామని సీఎం రేఖా గుప్తా వెల్లడించారు. బురాయ్‌లో ప్రయోగాత్మక పరీక్ష విజయవంతమైందన్నారు. ఐఐటీ-కాన్పూర్ సహకారంతో ఢిల్లీ ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌కు ఐఎండీ, ఐఐటీఎమ్-పుణె తోడ్పాటును అందిస్తున్నాయి. దీపావళి తర్వాత పొగ మంచు సీజన్‌లో కాలుష్య కణాలను తగ్గించడానికి వాయువ్య ఢిల్లీలో అయిదు చోట్ల ఈ కృత్రిమ వర్షం కురిపించనున్నారు. ఇందుకోసం డీజీసీపీ అనుమతి పొందారు. సిల్వర్ అయోడైడ్ లేదా సోడియం క్లోరైడ్ లాంటి పదార్థాలను మేఘాల్లోకి విడుదల చేయడం ద్వారా కృత్రిమ వర్షాన్ని కురిపిస్తారు. ఈ వర్షం కారణంగా రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంది.

# పాక్-అఫ్గాన్ ఘర్షణలు.. శాంతి చర్చల్లో ప్రతిష్టంభన

సరిహద్దు వెంబడి ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ ల మధ్య కొనసాగుతోన్న చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. భద్రతాపరంగా కీలకమైన అంశాల్లో తాలిబన్ అసంబద్ధంగా వ్యవహరిస్తోందని పాక్ ఆరోపించింది. పాక్-అఫ్గాన్‌ల మధ్య దీర్ఘకాలిక శాంతి ఒప్పందం కోసం ఈ రెండు దేశాల మధ్య తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో రెండోదశ చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే ఇరువర్గాల మధ్య సంధి కుదరకపోవడంతో ఈ చర్చలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. ఇస్తాంబుల్‌లో ఈ చర్చలు జరుగుతోన్న సమయంలోనే పాక్-అఫ్గాన్ సరిహద్దు మరోసారి భగ్గుమంది. ఆదివారం చోటుచేసుకున్న ఘర్షణల్లో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు పాక్ సైన్యం వెల్లడించింది. మరోవైపు అఫ్గాన్ సరిహద్దు నుంచి తమ దేశంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన 25 మంది ఉగ్రవాదులను కాల్చిచంపినట్లు పాక్ తెలిపింది. వారిలో నలుగురు ఆత్మాహుతి బాంబర్లు ఉన్నారని పేర్కొంది. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో ఈ చొరబాటు యత్నాలు జరిగాయని వివరించింది. వీటిని నిరోధించే లక్ష్యంతో జరిపిన ఆపరేషన్లలో భద్రతా దళాలు పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నాయి.

కరాచీ, లాహోర్‌లకు విమాన మార్గాల్లో పాక్ మార్పులు

ఈ చొరబాట్లతో ఉగ్రవాదాన్ని కట్టడి చేసే విషయంలో అఫ్గాన్



తీసుకుంటున్న చర్యలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పాక్ ఆరోపించింది. అయితే ఈ వ్యాఖ్యలపై తాలిబన్ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదు. కాగా.. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారంటూ పాక్ చేస్తోన్న ఆరోపణలను అఫ్గాన్ ముందు నుంచి ఖండిస్తోంది. అలాగే తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించేలా పాక్ సైన్యం తీసుకుంటున్న చర్యలను తప్పుపట్టింది.

# రిసార్టులో కరూర్ బాధిత కుటుంబాలకు విజయ్ ఓదార్పు

తమిళ అగ్రనటుడు, టీవీకే అధినేత విజయ్ ఎట్టకేలకు కరూర్ బాధిత కుటుంబాలను కలుసుకున్నారు. సోమవారం మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌లో వాళ్లను పరామర్శించి.. ఓదార్చి.. పరిహారం అందజేశారు. ఈ నేపథ్యంతో ఆ పరిసర ప్రాంతాల్లో గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.కరూర్ తొక్కిసలాటకు నేటితో సరిగ్గా నెల రోజులు పూర్తైంది. సెప్టెంబర్ 27వ తేదీన టీవీకే ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట జరిగి 41 మంది మరణించారు. ఈ ఘటన తీవ్ర విచారం వ్యక్తం చేసిన విజయ్.. బాధిత కుటుంబాలకు టీవీకే తరఫున పరిహారం కూడా ప్రకటించారు. అయితే అప్పటి నుంచి కరూర్ వెళ్లేందుకు ఆయనకు పోలీసుల నుంచి అనుమతి లభించడం లేదు. దీంతో.. దీంతో బాధిత కుటుంబాలనే



మహాబలిపురంలోని ఓ రిసార్ట్‌కు రప్పించారు. బాధిత కుటుంబాల కోసం రిసార్ట్‌లో టీవీకే పార్టీ 50 గదులను బుక్ చేసింది. వాళ్లందరినీ విడివిడిగా కలిసి విజయ్ పరిహారం అందిస్తున్నారు. కరూర్‌లో విజయ్ నిర్వహించిన ర్యాలీలో జరిగిన తొక్కిసలాట దేశవ్యాప్తంగా దిగ్భ్రాంతికి గురిచేసింది ఈ ఘటనకు సంబంధించి టీవీకేకు సంబంధించిన కొందరిని పోలీసులు అరెస్టు చేశారు. తొక్కిసలాట ఘటనలో కుట్ర కోణం ఉందని ఆరోపిస్తూ.. స్వతంత్ర దర్యాప్తు కోరుతూ విజయ్ పార్టీ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. దీన్ని తొలుత వ్యతిరేకించిన న్యాయస్థానం.. ఆ తర్వాత సిట్ దర్యాప్తునకు ఆదేశించింది. అటుపై సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ దర్యాప్తు చేస్తుండగా, రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి పర్యవేక్షణ కమిటీ ఆ దర్యాప్తును ఎప్పటికప్పుడు సమీక్షించనుంది. ప్రామాణిక నిర్వహణ విధాన నిబంధనలు రూపొందించేవరకు హైవేలపై ఏ రాజకీయ పార్టీ సభలకు పోలీసులు అనుమతివ్వరని తమిళనాడు ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉంది.

## మొంథా తుఫాన్..

## ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం

-మొదటిపేజీ తరువాయి

ఎటువంటి అలసత్వం కనిపించకూడదు. వివిధ జిల్లాల కలెక్టర్లతో అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు. నెల్లూరు జిల్లాలో ఆదివారం రాత్రి నుంచి వర్షాలు కురుస్తున్నాయని చెప్పిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా... అన్ని రక్షణ చర్యలు తీసుకున్నామని సీఎంకు వివరించిన శుక్లా.క ఆర్టీజీఎస్ నుంచి సమాచారం అందుతుంది. ఎక్కడా చెరువులు, కాలువ గట్లు తెగిపడకుండా చూసుకోవాలి సీఎం చంద్రబాబు. భారీ వర్షాలతో నీరు ఎక్కడా నిలిచిపోకుండా డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించాలి. తుఫాను సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా చూసుకోవాలి. విజయవాడ, మంగళగిరి, విశాఖ వంటి కొండ ప్రాంతాల్లో కొండచరియలు జారిపడకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి. మొంథా తుఫాన్ కార్యాచరణ భవిష్యత్‌లో వచ్చే తుఫాన్లను ఎదుర్కొనేందుకు ఒక మోడల్ కావాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

## 12 రాష్ట్రాలలో ఎస్ఐఆర్

## రెండో దశను ప్రారంభిస్తాం




**న్యూఢిల్లీ:** దేశ వ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటిగ్రేటెడ్ రివిజన్ - ఎస్ఐఆర్) ఫేజ్‌వన్ విజయవంతంగా ముగిసిందని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. సోమవారం(సెప్టెంబర్ 27) కేంద్రం ఎన్నికల సంఘం మీడియా సమావేశంలో ఎస్ఐఆర్ మాట్లాడారు. 1951నుంచి 2004 వరకు ఎనిమిది సార్లు ఎస్ఐఆర్ నిర్వహించారు. 21ఏళ్ల తర్వాత మళ్లీ ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తి చేస్తున్నాం. బిహార్‌లో 7.5కోట్ల మంది ఎస్ఐఆర్ విజయవంతంగా పూర్తయ్యింది. బిహార్‌లో ఎస్ఐఆర్‌పై ఎవరు అభ్యంతరాలు చెప్పలేదు. త్వరలో రెండో దశలో 12 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తాం. ఈరోజు అర్ధరాత్రి తర్వాత ఓటర్ల జాబితా లాక్ చేస్తాం. ప్రతి ఇంటికి మూడుసార్లు బిఎల్ఓ విజిట్ చేస్తారు. బీఎల్ఓ ఇచ్చే ఎన్యుమరేషన్ ఫాంలో వివరాలు నమోదు చేసి సంతకం చేయాలి. 2003లో ఎవరితో ఉన్నామని లింక్ వివరాలు నమోదు చేయాలి. ఎన్యుమరేషన్ ఫామ్‌లో మ్యాచింగ్ , లింకింగ్ ప్రధానం.ఎన్యుమరేషన్ ఫాం రిటర్న్ చేసిన వారినే ఓటర్ జాబితాలో నమోదు చేస్తారు. బూత్ లెవెల్ ఏజెంట్లు 50 ఫారంలు ఎన్నికల సంఘానికి అందజేయవచ్చు. అన్ని ఎన్యుమరేషన్ ఫారంలు వచ్చిన తర్వాత ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేస్తాం'అని తెలిపారు. ఇందులో భాగంగా నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకు ఎస్ఐఆర్. డిసెంబర్ 9న ముసాయిదా జాబితా విడుదల. డిసెంబర్ 9 నుంచి 8 జనవరి వరకు అభ్యంతరాల స్వీకరణ. డిసెంబర్ 9 నుంచి జనవరి 31 వరకు హియరింగ్ ,వెరిఫికేషన్ ఫిబ్రవరి 7న ఓటర్ల తుది జాబితా విడుదల ఉంటుందని వెల్లడించారు.

## డిజిటల్ అరెస్ట్..అత్యంత భయంకరమైన ముప్పు



**ఢిల్లీ:** డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

## 'దేశం పరువు తీశారు..'

## రాష్ట్రాలపై సుప్రీం కోర్టు ఆ?గ్రహం

వీధి కుక్కల వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. రాష్ట్రాలపై సోమవారం సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఉత్తర్వులను అమలు చేయడంలో ఘోరంగా విఫలమయ్యాయని.. తద్వారా అంతర్జాతీయ స్థాయిలో దేశం పరువు తీశారంటూ తీవ్ర వ్యాఖ్యలే చేసింది. వీధి కుక్కల నియంత్రణకు ఆగస్టులో సుప్రీం కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. షెల్టర్ల ఏర్పాటు అంశం పరిశీలన నేపథ్యంలో.. శునకాలను పట్టుకుని, శస్త్రచికిత్స చేసి, తిరిగి వదిలే విధానాన్ని అమలు చేయాలని ఆగష్టు నెలలో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశించింది. ఈ మేరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ అఫిడవిట్లు దాఖలు చేయాలని రాష్ట్రాలకు సూచించింది. కానీ ఇప్పటివరకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ, ఢిల్లీ ప్రభుత్వాలు మాత్రమే స్పందించాయి. అవి కూడా దీపావళి సెలవుల్లో అఫిడవిట్లు సమర్పించడంతో రికార్డుల్లో అధికారికంగా నమోదు కాలేదు. ఈ పరిణామంపై సోమవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు నెలలు గడిచినా, ఇంకా స్పందన లేదు. దీని అర్థం ఏంటి?. మీరు స్పందించకపోవడంతో.. ప్రపంచస్థాయిలో దేశం పరువును మీరే తీస్తున్నారు. ఇది సిగ్గు చేటు.. అంటూ రాష్ట్రాలపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో.. నవంబర్ 3న అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. అయితే.. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ సీఎస్‌లకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. తమ ఆదేశాల తర్వాత కూడా దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు నమోదు చేసుకున్నాయని కోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది.

# కోటిపల్లి రేవు,పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సుభాష్





- ప్రజల భద్రతే.. కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యం
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ప్రభుత్వం అండగా ఉంటుంది.. ధైర్యంగా ఉండాలంటూ ప్రజలకు సూచన
- యుద్ధ ప్రాతిపదికన ముందస్తు రక్షణ చర్యలు తీసుకున్నాం - మంత్రి సుభాష్

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోంథా' తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం సందర్శించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలం కోటిపల్లిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ పునరావాస కేంద్రంను పరిశీలించారు. కోటిపల్లి పుష్కర ఘాట్లను, రేవును ఆనుకుని ఉన్న వీధులలో తిరిగి ప్రజలను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశాలు ఉండడంతో ప్రజలంతా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రక్షిత మంచినీరు, ఆహారం, పాలు, తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సంబంధిత సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ కి తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. పలువురు ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని రక్షణ చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, అన్ని విభాగాల అధికారులు కూడా తుఫాను సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారన్నారు. వాతావరణం ప్రశాంతంగా ఉందని అశ్రద్ధ వద్దని, ప్రజల భద్రతే ముఖ్యమన్నారు. ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తుగా అన్ని చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ సెలవులు రద్దు చేయడం జరిగిందన్నారు. గతంలో వచ్చిన హుద్ హుద్, తిథలి తుఫాన్ల అనుభవంతో ఎలాంటి నష్టం జరగకుండా యుద్ధ ప్రాతిపదికన తగు రక్షణ చర్యలు చేపట్టామన్నారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, స్థానిక కూటమి నాయకులు, వెంటూరి వీర్రాఘవులు, కోటిపల్లి సర్పంచ్ పేమ్మాడి బేబీ సత్తిబాబు, బీజేపీ నాయకుడు కర్రి చిట్టిబాబు, కంచుమర్తి బాబురావు, యువ నాయకులు, గొడవర్తి రామకృష్ణ చీకట్ల సోమేష్, చీకట్ల రాము,కోటిపల్లి మత్యకారసొసైటి ప్రెసిడెంట్ ఓలేటి సుబ్రహ్మణ్యం, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## "మొంథా" తుఫాన్ నేపథ్యంలో

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### - పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ అక్టోబర్ 27:** అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మొంథా తుఫాన్ను ప్రభావం అధికంగా ఉంటుందన్న వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేసిన ఏర్పాట్లు గురించి అనపర్తి నియోజకవర్గం మండలం స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు సలహాలు,సూచనలు చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఇవాళ దూసుకొస్తున్న మొంథా తుపాను తీవ్రత దృశ్య రాష్ట్ర ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉండి, ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతా ఉంది. దానిలో భాగంగానే ఈరోజు నుంచి తుఫాను ప్రభావం మొదలవుతుందనేది అంచనా ఉన్న నేపథ్యంలో ఈరోజు అనపర్తి నియోజకవర్గం లో నాలుగు మండలాలు కు సంబంధించి అధికారులు ఏ విధంగా అప్రమత్తం అయ్యారు, ఏ విధంగా ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉన్నారనే దానిపైన ఒకసారి సమీక్ష నిర్వహించుకోవడం జరిగింది. అనపర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ సమీక్షనిర్వహించుకున్నాం. నాలుగు మండల అధికారులు ఒక టీం గా ఏర్పడి ప్రభుత్వ సూచనలు మేరకు జిల్లా కలెక్టర్ మార్గ నిర్దేశాలకు అందరూ ఎలెక్ట్ గా ఉన్నారు కొన్ని కొన్ని సూచనలు సలహాలను వారికి కూడా అందివ్వడం జరిగింది. తప్పనిసరిగా ఈ నాలుగు రోజులు అధికారులతో పాటు కూటమి నాయకులందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం 24/7 పర్యవేక్షణ చేసి ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు నియోజకవర్గంలో తలెత్తకుండా చర్యలు తీసుకోవడంలో ముందు జాగ్రత్తలు తీసుకున్నాం. ముఖ్యంగా ఏదైతే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇటువంటి పకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటి విషయంలో సహాయక చర్యలు చేపట్టడంలో గాని, ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడంలో గాని ఆయన ముందుండే చెయ్యి. 1996లో ఏదైతే కోనసీమలో ఏర్పడినటువంటి వరదలు నాటి నుంచి విశాఖపట్నంలో గాని, తర్వాత ఏర్పడిన ప్రకృతి వైపరీత్యాల విషయంలో వారు తీసుకున్న శ్రద్ధ గాని వారు చేపట్టిన సహాయక చర్యలు గాని తీసుకున్న జాగ్రత్తలు గానీ ఇవన్నీ అందరికీ తెలిసినవే, పక్క రాష్ట్రాలకు సమస్యలు వచ్చినప్పుడు కూడా ఇక్కడ ఆంధ్రప్రదేశ్ నుంచి టీమ్స్ ను పంపించి సహాయక చర్యలు చేపట్టిన సందర్భాలు ప్రజలందరికీ తెలుసు. అటువంటి పరిస్థితుల్లో ఇవాళ ప్రతి ఒక్కరు దీనిని బాధ్యతగా తీసుకొని బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని ఇవాళ అధికారులు కూడా సంసిద్ధంగా ఉన్నారు. తప్పనిసరిగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీఓ లు, తహసీల్దార్ లు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలో పరిష్కారం చూపండి

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల నుండి 145 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ జగదీష్



**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ప్రతీ పిటీషన్ ను లోతుగా విచారించి చట్ట పరిధిలో పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు జిల్లా ఎస్పీ జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలమూలల నుండి వచ్చిన ప్రజల నుండి ఎస్పీ గారు 145 ఫిర్యాదులు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నుంచి శబరిమలకు

# పాదయాత్ర చేపట్టిన 156మంది భక్తులు

### - పాతూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పడిపూజ, అన్నదానం
### - అయ్యప్ప కరుణ వలనే ఎమ్మెల్యే అయ్యానన్న దగ్గుపాటి



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:** హరిహరసుతుడు అయ్యప్ప కృపాకటాక్షల వలనే తాను ఎమ్మెల్యే అయ్యానని.. అయ్యప్ప దయ ఉంటే సాధ్యం కానిది ఏమీ ఉండదని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. హైదరాబాద్ నుంచి శబరిమలకు పాదయాత్ర చేపట్టిన భక్తులతో నగరంలోని పాతూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పడిపూజ, అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంగాచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ముందుగా పడిపూజ అనంతరం.. అయ్యప్ప భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి శబరిమలకు 1300కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం అంత చిన్న విషయం కాదన్నారు. అయ్యప్ప తోడు ఉండటం వలనే ఇది సాధ్యమవుతోందన్నారు. తాను కూడా 1999 నుంచి మాల వేస్తున్నానని.. ప్రస్తుతం 25వ సారి దీక్ష చేపట్టినట్టు తెలిపారు. అయ్యప్ప దయ వలనే ఎమ్మెల్యే స్థాయికి వచ్చానన్నారు. గత ఆరేళ్లుగా పాదయాత్ర చేస్తున్న భక్తులకు అన్నదానం చేస్తున్న రంగాచారిని అభినందించారు. ప్రతి ఏటా నా వంతు సహకారం కూడా అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## 29 న తిరుపతి లో బిసి నిరసన ఉద్యమం !


### రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు శ్రీ మతి సంకారపు జయశ్రీ



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27:** చట్ట సభల్లో బీసీ లకు రాష్ట్ర వ్యాప్తంగా న్యాయం చేయాలని కోరుతూ ఈనెల 29 వతేది తిరుపతి లో ఒకరోజు రిలే నిరాహార దీక్షచే పడతామని రాష్ట్ర బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీ మతి సంకారపు జయశ్రీ పేర్కొన్నారు. సోమవారం ఈ విషయం పత్రికల వారికి ఆమె తెలియజేసారు.ఛలో తిరుపతి కార్యక్రమం ప్రతీ ఒక్క బీసీ సోదర, సోదరీమణులు విజయ వంతం చేయాలని ఆమెకోరారు.ఆమె వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం పార్థసారధి డైరెక్టర్ బీసీ మల్లన్న, బీసీ సంఘం వైస్ వడ్డే రవి, అధ్యక్షులు బండి వెంకటేష్, ట్రెజరర్ బిటి కొండయ్య, రాష్ట్ర అధ్యక్షులు చింతా నాగరాజు, చేనేత సంఘం తరుపున గిర్రాజు శశి,నీలూరి శ్రీ నివాసులు ఆదినారాయణ, నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీలకు అనంత క్రీడాకారుడు

-అభినందించిన ఎమ్ఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్





**అనంతపురం, అక్టోబర్ 27(అంకుశం పత్రిక) :** అనంతపురం పట్టణానికి చెందిన వి.కుశ్వంత్ రెడ్డి ఈనెల 23,24,25 తేదీలలో విజయనగరంలో జరిగిన 8వ క్యాడట్ అంతర్ జిల్లాల తైక్వాండో పోటీలలో (రాష్ట్ర స్థాయి) కొరిగి విభాగం -61కేజిలలో పోటీపడి బంగారు పతకం సాధించడం జరిగింది. నవంబర్ 21,22,23 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి పోటీలకు మన రాష్ట్రం నుంచి కుశ్వంత్ రెడ్డి రెడ్డి ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గురుస్వామి తెలిపారు. అలాగే క్యాడెట్ బాలికల విభాగంలో ఎమ్. సుగ్ర ఫాతిమా -32 లో రజత పతకం, ఎస్.హేమశ్రీ-41, వై.ప్రణవి శ్రీ సాయి - 35 లో కాంశ్య పతకాలు సాధించి ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయికి ఎంపిక అయిన కుశ్వంత్ రెడ్డిని, మిగతా పతక విజేతలను అనంతపురం ఎమ్ ఎల్ఏ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తన నివాసంలో పతకం మెడలో వేసి అభినందించారు. శిక్షకులు మనీంద్ర, వెంకటేశులును కూడా ఎమ్ఎల్ఏ అభినందించడం జరిగింది. జాతీయ స్థాయిలో కూడా పతకం సాధించి రాష్ట్రానికి, జిల్లాకు, గురువులకు, తల్లి,దండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన అన్నారు.

## కల్తీ ఆహార వస్తువుల అక్రమాలపై చర్యలు తీసుకోండి,

- డాక్టర్ పోతుల నాగరాజు రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు



**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:**అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో అనంతపురం నగరంలోనాణ్యమైన ఆహార వస్తువులను అందుబాటులో ఉండే విధంగాను, కల్తీ ఆహార వస్తువులను అమ్ముతున్న అక్రమ వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకొని ప్రజలను ఈ కల్తీ ఆహారం వస్తువుల నుంచి కాపాడాలని, రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు పోతుల నాగరాజు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా పాలు, ఆయిల్, మంచి నీళ్లు ఇంకా మసాలా దినుసులు, ఇలా ప్రతిది కల్తీ అయ్యింది. వీటిని కట్టడి చేసి నాణ్యమైన కల్తీ లేని వాటిని ప్రజల కు అందుబాటులో ఉండే విదంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కి ఆర్ పి ఎస్ విజ్ఞప్తి. అనంతపురం నగరం లోని ప్రజలు అనేక సమస్యల తో ఇబ్బంది పడుతున్నారు. అలాగే ప్రతి రోజు బయట నుంచి నగరములో వివిధ రకాల పనుల కోసం వేలాది మంది ప్రజలు వస్తుంటారు. ఇలాంటి పరిస్థితిలో నగరంలో రహదారుల పరిస్థితి సరిగా లేదు, ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉంది, పుట్ పాత్ లు లేక పోవడం వలన పాద చారులు, చిన్నారులు, విద్యార్థులు, వృద్ధులు చాలా ఇబ్బంది పడుతున్నారు, అలాగే పబ్లిక్ టాయిలెట్ అందుబాటులో లేక విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే నగరంలో వాహనాలకు పార్కింగ్ వసతులు లేవు, నగరం ఉద్యాన వనాలు ప్రతి డివిజన్ లో ఏర్పాటు చేయాలని, ఇంకా నగరం లో ప్రజలకు మెరుగైన మంచి నీటి సరఫరా అందించాలని జిల్లా కలెక్టర్ గారికి రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డా. నారాయణ నాయక్ ,కాంగ్రెస్ జిల్లా నాయకులు కిష్ణ, జిల్లా నాయకులు హేమంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలకు నాణ్యమైన పరిష్కార మార్గాన్ని చూపాలి...జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో 565 ప్రజల నుంచి అర్జీల స్వీకరణ...






**అంకుశం న్యూస్ అనంతపురం ,అక్టోబర్ 27:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజల నుంచిప్రజా సమస్య పరిష్కార వేదికలోవచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ఓ. ఆనంద్ ఆదేశించారు. అర్జీలను స్వీకరించిన తర్వాత వాటిని పరిశీలించి నాణ్యమైన పరిష్కారమార్గాన్ని అర్జీదారులకు చూపాలనిసూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలోవివిధసమస్యలపై ప్రజలు అందజేసిన 565అర్జీలను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్వీకరించి సంబంధిత శాఖ అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధికప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్)లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాల పరిమితులో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ,అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీకలెక్టర్లు మల్లికార్జున, రామ్మోహన్, ఆనంద్, వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖలకు సంబందించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

- కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- న్యామద్దల - చిన్నప్పేట రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే సునీత
- గతంలో ఎప్పుడూ లేని విధంగా రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఎమ్మెల్యే





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:** రాప్తాడు నియోజకవర్గంలోని పెండింగ్ రోడ్లు ఇతర పనులు కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలనిరోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి.. ప్రయాణీకులకు, గ్రామస్థులకు ఇబ్బందులు తొలగించాలని కాంట్రాక్టర్లను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల నుంచి వయా చిన్నప్పేట మీదుగా హరియాన్ చెరువు వరకు జరుగుతున్న రోడ్డు పనులను ఆమె మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. చిన్నప్పేట గ్రామంలో స్థానికులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రోడ్డు పనులను పరిశీలించారు. 2కోట్ల 94లక్షల రూపాయల నిధులతో 3.7 కిలోమీటర్ల తారురోడ్డు, సీ.సీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. పనులు ఎంత మేర జరిగాయన్నది ఆరా తీశారు. ప్రస్తుతం 3కిలోమీటర్ల మేర తారు రోడ్డు పనులు పూర్తి చేసినట్టు కాంట్రాక్టర్లు, అధికారులు తెలిపారు. ఇంకా 6వందల మీటర్లు సీసీ రోడ్డు, వంద మీటర్ల బ్రిడ్జి నిర్మాణ పనులు వేగంగా జరగాలన్నారు. ఈ పనులు పూర్తైతే ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఉండవన్నారు. కాంట్రాక్టర్లు వేగంగా పని చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 1.2కిలోమీటర్ల బురుజుగుట్టపల్లి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 12లక్షలు, వెల్దుర్తి నుంచి ఎర్రోనిపల్లి వరకు 12కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 3కోట్ల 35లక్షలు, ధర్మవరం-కొత్తచెరువు రోడ్డులోని ఆమిదాలకుంట నుంచి ఒంటికొండ మీదుగా వెంకటంపల్లి వైపు 6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 35 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలో ఆ పనులను ప్రారంభించి.. వేగంగా పూర్తి చేస్తామన్నారు. ఒక కోటి 41 లక్షలతో నాగసముద్రం గ్రామంలోకి బి.టి రోడ్డు, 7గ్రామ పంచాయతీలలోని, 10గ్రామాలలో 3.60కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. బసంపల్లి, చందమూరు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. గత ఐదేళ్లలో జరిగిన నిర్లక్ష్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు ప్రధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఇంకా ఎక్కడెక్కడ రోడ్లు వేయాలన్నది గుర్తిస్తున్నామని.. రానున్న రోజుల్లో ఎక్కడా రోడ్డు సమస్య లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఇంకనూ వేయవలసిన రోడ్లను గుర్తించడం జరిగింది. వాటికి కూడా త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు...

## ఆయుధాలు, సాధనాల పట్ల

# అవగాహన కల్గి ఉండటం మంచిది







- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాల ప్రదర్శన ... వీటిపై విద్యార్థులకు అవగాహన

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:** పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కల్గి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని షాదీఖానాలో సోమవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు తమ దైనందిన విధుల్లో వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, సాధనాలను ప్రదర్శనలో ఉంచారు. సుశిక్షుతులైన సిబ్బందిచే సందర్శనకు విచ్చేసిన ప్రజలకు ఆయుధాల గురించి అవగాహన చేశారు. సందర్భంలో ఎలాంటి ఆయుధాన్ని వినియోగిస్తారు, వాటి పని తీరు గురించి ఈసందర్భంగా విద్యార్థులకు జిల్లా ఎస్పీ జగదీష్ అవగాహన కల్పించారు.

**ఈసందర్భంగా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ**

ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21 వ తేదీ నుండీ 31 వ తేదీ వరకు విధినిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన పోలీసుల జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు జరుపుకోవడం దేశ వ్యాప్తంజా ఆనవాయితీగా వస్తోంది. జిల్లాలో కూడా... పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము. ఈ వారోత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ 21 అమర వీరుల సంస్మరణ దినంతో ప్రారంభించి అక్టోబర్ 31 వరకు జరుపుకుంటాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. పోలీసు నిబద్దత, కార్యధీక్షత పట్ల చైతన్యం చేస్తున్నాం. పోలీసు అమరవీరుల స్ఫూర్తితో పోలీసు అమరవీరుల కుటుంబాల సంక్షేమాన్ని సమీక్షించి వారి శ్రేయస్సు గురించి కృషి చేస్తున్నాము. ఈ వారోత్సవాలలో భాగంగా...ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతోందని ఎస్పీ జగదీష్ తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసు వ్యవస్థ ప్రజలకు తెలిపేది ఒక్కటే..... పోలీసులు కూడా మీ కుటుంబంలో ఒకరిగా బావించండి. మీకు ఎప్పుడు ఏ సహాయం కావాలన్న పోలీసులుగా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటాము. మా పై విశ్వాసం పెంచుకోండి. ప్రజా సేవయే మా పరమావదిగా, ప్రజలు ప్రశాంత జీవనం గడపటం మా సంకల్పం.

**ఆయుధాలు, పరికరాలు, సాధనాలపై విద్యార్థులకు అవగాహన చేసిన జిల్లా ఎస్పీ**

జిల్లా ఎస్పీ జగదీష్ఓపికతో విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాధనాలపై అవగాహన చేశారు. వాటి పనితీరు, ఎక్కడ/ఎప్పుడు తయారు చేశారు, విధి నిర్వహణలో ఎలాంటి సందర్భాలలో వాడుతారో తెలియజేశారు. అసాంఘిక శక్తుల ఆటకట్టించడానికి, శాంతి భద్రతల పరిరక్షణకు తోడ్పడే ఆయుధాల వినియోగం గురించి వివరించారు. VHF హ్యాండ్ సెట్ ద్వారా పోలీసులు తమ విధుల్లో సమాచారాన్ని ఎలా ఇచ్చి పుచ్చుకుంటారో విద్యార్థులతో మాట్లాడించారు. పోలీసు జాగిలంతో షేక్ హ్యాండ్ ఇప్పించడంతో పిల్లల్లో ఉత్తేజం మరింత రెట్టింపయ్యింది.

**ప్రదర్శనలో ఉంచిన ఆయుధాలు :**

.22 రైఫిల్ , .410 మస్కెట్ , .303 రైఫిల్ , 762 ఎం.ఎం SLR, ఏ.కే 47, 5.56 ఎం.ఎం (ఇన్సాస్ ), 9 ఎం.ఎం. కార్బైన్ , .38 రివాల్వర్ , 9 ఎం.ఎం ఫిస్టోల్ , 9 ఎం.ఎం గ్లాక్ , వి.ఎల్ ఫిస్టోల్ , ప్రొజెక్టర్ ఫైరోటెక్ , 12 బోర్ పంప్ యాక్షన్ గన్ , ఎల్ .ఎం.జి, 51 ఎం.ఎం మోటారు, హెచ్ .ఇ 36 గ్రనేడ్ , యాంటీ రైట్ గన్స్ , గ్యాస్ గన్ , రోబోటెక్ ( బాడీ ప్రొటెక్టర్ ) , సేవాదళ్ డ్రస్ , ఫైబర్ లాఠీ, బాడీ ప్రొటెక్టర్ , స్టోన్ గార్డు, హెల్మెట్ , కేన్ లాఠీ, బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ హెవీ, మీడియం, లైట్ ... డే మరియు నైట్ విజన్ బైనాక్యూలర్లు, జి.పి.ఎస్ , మెగాఫోన్ , లెటర్ బాంబు డిటెక్టర్ , డి.ఎస్ .ఎం.డి, HHMD, NLJD, నార్కో డిటెక్షన్ కిట్ , బాంబ్ బ్లాంకెట్ , బాంబ్ షీల్డ్ , ఎక్స్ప్లోజివ్ డిటెక్టర్ , పాలిరే యు.వి.లైట్ , క్లూస్ టీం, డస్ట్ ఫుట్ ప్రింట్ లిఫ్టర్ , టెథర్ డ్రోన్ మరియు డ్రోన్ కెమేరాలు, LHMS, బాడీవోన్ కెమేరాలు, నెట్వర్క్ కెమేరాలు, సిమ్ బేస్ కెమేరాలు, ఫిన్స్ ( ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్ వర్కింగ్ సిస్టం) , డ్రోన్ కెమేరాలు, డి.ఎఫ్ .ఐ.డి, బాంబు రింగ్, వాటర్ కేనన్ , వజ్ర వాహనాలు మరియు డాగ్ బృందాలను ప్రదర్శనలో ఉంచారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు పవన్ కుమార్ , మధు, రాముడు, ఆర్ ఎస్ ఐ లు బాబ్జాన్ , మగ్బుల్ , రమేష్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, పోలీసు సిబ్బంది మరియు నగరంలోని పలు విద్యాసంస్థలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు

## అనంతలో 77లక్షలతో

# రోడ్లు, మోటార్ పంప్స్ ప్రారంభం

- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, కమిషనర్ బాలాస్వామి
- నగరంలో 30కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్న ఎమ్మెల్యేలిఎంపీ





**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 27:** అనంతపురం జిల్లా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీర్చే బాధ్యత మాది అని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో ఆయన 77 లక్షలతో సీసీ రోడ్లు, మోటార్ పంపులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామి తో పాటు అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బుద్ధప నగర్, శ్రీనగర్ కాలనీల్లో ఉన్న వాటర్ ట్యాంకుల వద్ద స్టార్ డెల్టా స్టార్టర్ బాక్స్, 20హె.పి. బూస్టర్ మోనోబ్లాక్ మోటార్ పంపులను ఏర్పాటు చేశారు. అత్యాధునిక మోటార్లను కేవలం ఐదు లక్షలతో ఏర్పాటు చేశారు. ఆజాద్ నగర్, ఒకటవ రోడ్డు లోని పొట్టి శ్రీరాములు స్కూల్ వద్ద నూతన సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. మొత్తం వీటి విలువ 77 లక్షల వరకు ఉంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 30 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేశామన్నారు. 20ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, డ్రైన్లు కూడా వేస్తున్నట్లు చెప్పారు. గతంలో కొన్ని కాలనీల్లో రోజు మార్చి రోజు నీరు వస్తుండేదన్నారు. ఇప్పుడు అత్యాధునిక మోటార్లు ఏర్పాటు చేసి ప్రతిరోజు నీరు అందించే విధంగా చూస్తున్నామన్నారు. దీనివల్ల చాలా కాలనీలకు ప్రతిరోజు నీరు అందుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వీలైనంత తక్కువ మొత్తానికి ఎక్కువ పనులు జరిగేలా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు సమావేశాలకు సరైన సదుపాయం లేదని తమ దృష్టికి తీసుకొచ్చారని.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దీనిపై స్పందించి అందుకు సంబంధించిన కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో అనంతపురం నగరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చూస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## అనాధ ఆశ్రమం లో హిజ్రాల సేవా కార్యక్రమం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27:** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో హిజ్రాలు సేవా కార్యక్రమం లో పాల్గొన్నారు. తమ సంఘం ప్రెసిడెంట్ రాష్ట్ర నాయకురాలు ఆశీపమ్మ పుట్టినరోజు సందర్బంగా అనాధ ఆశ్రమం లో స్వీట్లు పండ్లు పంచిపెట్టి వంట సరుకులు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో చిట్టి, కావేరి, ఇందు, స్మిత, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మండల వినియోగదారుల సంఘము సమావేశం



**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 27:** 27వ తేదీన ధర్మవరం మండల వినియోగదారుల సంఘం నందు గౌరవాధ్యక్షులు శ్రీ కుళ్లాయప్ప ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశమునకు శ్రీ సత్యసాయి జిల్లా వినియోగదారుల సంస్థ సమైక్య అధ్యక్షులు శ్రీ జి సురేష్ కుమార్ హాజరైనారు సమావేశము నందు పలు విషయములు చర్చించిన అనంతరము ధర్మవరం వినియోగదారుల సమాచార కేంద్రం మరియు ధర్మవరం వినియోగదారుల సంఘమునకు తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది అధ్యక్షులుగా శ్రీ ఎస్ గోవిందప్ప గారిని మరియు సెక్రటరీగా శ్రీ చిన్న తంబి చిన్నప్ప గారిని నిర్ణయించడమైనది తదుపరి వినియోగదారుల సంఘమునకు ఎన్నికలు జరుగునంతవరకు వీరు తమ పదవు లలో కొనసాగుతారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు పల్లెం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. తదుపరి ఎన్నికలు 2026 ఏప్రిల్ నెలలో జరుగును అని తీర్మానించినారు. చిన్న తంబి చిన్నప్ప సెక్రటరీ ఈ విషయం తెలియజేసారు.

## చియా సీడ్ సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి



- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధికదిరి, అక్టోబర్ 27:** జిల్లాలో చియా సీడ్ సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమం అనంతరం... చియా సీడ్ సాగు విధానం పై ప్రచార కరపత్రాలను కదిరి శాసన సభ్యులు శ్రీ కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, ఆర్డీవో వివిఎస్ శర్మతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చియా సీడ్ సాగు పద్ధతులు, నీటి నిర్వహణ, ఎరువుల వాడకం యాజమాన్య పద్ధతులు తదితరాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అంతేకాకుండా ఈ చియా సీడ్ వాడడం వల్ల ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. బరువు తగ్గడం, గుండె జీర్ణ సంబంధితఆరోగ్యం, రక్తంలో చక్కెర నియంత్రణ, హార్మోన్ల సమతుల్యత వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుల చట్టం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురము, అక్టోబర్ 27 :** విభిన్న ప్రతిభావంతుల చట్టం సమర్థవంతంగా అమలయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వికలాంగుల హక్కులు చట్టం 2016 & ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కులపై జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని, అలాగే అన్ని శాఖలలో దివ్యాంగులకు సంబంధించి రిజర్వేషన్ అమలు జరగాలని ఈ చట్టంలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయా శాఖల జిల్లా అధికారులకు, ఎస్హెచ్ఓలకు చట్టంలో ఉన్న నియమాలను గురించి అందరికీ అవగాహన కల్పించాలని, చట్టం ఉల్లంఘనకు ఎలాంటి వీలులేదని ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ నుంచి దివ్యాంగుల శిక్షణ ఇవ్వాలని, షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని శిక్షణలు అందించాలని, శిక్షణ గురించి అందరికీ తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్, డిఆర్డిఏ పిడి శైలజ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డీఈవో ప్రసాద్ బాబు, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, వాటాదారులు, ఎన్జీవోలు, మరియు పి.డబ్ల్యు.డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.